బిఆర్ఎస్ పాలన.. కాంగ్రెస్ ప్రభుత్వ పాలనపై బహిరంగ చర్చకు సిద్ధమా?



7 లో

ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట
ఆదివారం | 26 అక్టోబరు, 2025 | పేజీలు : 08



## కోటగుళ్ళను సందర్శించిన ఇంగ్లండ్ దేశస్థులు

**ప్రజాపక్షం/గణపురం:**ప్రసిద్ధిగాంచిన చారిత్రక సంపద కాకతీయుల కళా క్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళను శనివారం ఇంగ్లాండ్ దేశానికి చెందిన దంపతులు మిచెల్ రిచర్డ్, ఎలిజబెత్ లు సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయ చరిత్రను శిల్ప కళ నైపుణ్యాన్ని రామప్ప గైడ్ గోరంట్ల విజయ్ కుమార్ వారికి వివరించారు. అనంతరం ఇంగ్లాండ్ దేశస్థులు ఆలయ శిల్ప సంపదను ఆలయ ప్రాంగణంలోని శివ ద్వారా పాలక విగ్రహాలను ఫోటోలు వీడియోలు చిత్రీకరించుకున్నారు. కోటగుళ్ల శిల్ప సంపద ఎంతో అద్భుతమని వారు ఈసందర్భంగా అన్నారు.

### ఎలాంటి పొరపాట్లు లేకుండా

# స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ చేయాలి

### రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి



**ప్రజాపక్షం/హనుమకొండ :** స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ను ఎలాంటి పొరపాట్లు లేకుండా పూర్తి చేయాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు. శనివారం హైదరాబాద్ నుండి రాష్ట్ర అదనపు ముఖ్య ఎన్నికల అధికారి లోకేష్ కుమార్, ఇతర అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు ఎన్నికల అధికారులు, ఈ ఆర్ ఓ లతో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పురోగతిపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి మాట్లాడుతూ 2002 ఎలక్టోరల్ జాబితాతో నియోజకవర్గాల వారిగా 2025 ఎలక్టోరల్ జాబితా మ్యాపింగ్ చేసి 4 కేటగిరీలుగా విభజించడం జరిగిందని తెలిపారు. ఇందులో కేటగిరీ ఎ లో 1987 కంటే ముందు జన్మించి 2002, 2025 ఎలక్టోరల్ జాబితాలో నమోదు కాబడిన వారు, కేటగిరీ బి లో 1987 కంటే ముందు జన్మించి 2002 ఓటరు జాబితాలో లేకుండా 2025 జాబితాలో నమోదు కాబడిన వారు, కేటగిరీ సి లో 1987 నుంచి 2002 మధ్యలో జన్మించి 2025 ఓటరు జాబితాలో నమోదు కాబడిన వారు, కేటగిరీ డి లో 20022007 మధ్యలో జన్మించిన వారిగా విభజించడం జరిగిందని తెలిపారు. అన్ని కేటగిరీలు కలిపి రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 3 కోట్ల 33 లక్షల ఓటర్లను మ్యాపింగ్ చేయడం జరిగిందని తెలిపారు. మొదట మ్యాపింగ్ చేయబడిన కేటగిరి ఎ జాబితాను బి ఎల్ ఓ యాప్ ద్వారా నిర్ధారించుకోవాలని, తద్వారా ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా పోర్టల్ లో నమోదు చేయబడుతుందని తెలిపారు. అనంతరం కేటగిరి సి, క్యాటగిరి డి లలోని ఓటర్లను కేటగిరి ఎ కు మ్యాపింగ్ చేయాలని, ఈ ప్రక్రియను ఎ ఈ ఆర్ఆ ఓ ల ఆధ్వర్యంలో బిఎల్ ఓ సూపర్ వైజర్లు, బిఎల్ ఓ లు బి ఎల్ ఓ యాప్ ద్వారా వచ్చే శనివారం నాటికి పూర్తి చేయాలని తెలిపారు. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ మొదట కేటగిరి ఎ ఓటరు జాబితాను కన్ఫామ్ చేస్తామని తర్వాత కేటగిరి సి, డి లను కేటగిరి మ్యాపింగ్ శనివారం కల్లా పూర్తి చేస్తామని, రాష్ట్ర ఎన్నికల అధికారి సూచనలు పాటిస్తామని కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ వెంకట్ రెడ్డి, రెవెన్యూ డివిజన్ అధికారులు హనుమకొండ, పరకాల రాథోడ్ రమేష్, డాక్టర్ కే నారాయణ సంబంధిత జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

### స్థానిక ఎమ్మెల్యే సునితా లక్ష్మారెడ్డి

**ప్రజాఫక్షం/ హత్నూర :**హత్నూర మండలంలోని దన్యాం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి ప్రారంభించారు. మండలంలోని కాసాల, పన్యాల గోవింద ,రాజుపల్లి, కొన్యాల హత్నూరా తదితర గ్రామాలలో శనివారం ఐకెపి ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన దాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని, దాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఐకేపి కేంద్రాలలో , పిఏసిఎస్ ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో దాన్యాన్ని విక్రయించాలన్నారు. అదే విధంగా దాన్యం తూకం, వేసిన 24 గంటలలో రైతుల అకౌంట్లో డబ్బులు జమ చేయాలని ఆమె ప్రభుత్వాన్ని డిమాండ్చేశారు. కాగా రైతులకు అవసరమైన ద్యానం ఆరబెట్టుకోవడానికి కావాల్సిన టాపర్లు ,గొనె సంచులు సుథిలి, తదితర మౌళికమైన వసతులు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. సన్న వడ్లకు బోనస్ ఇస్తామని ప్రభుత్వం చెప్పినప్పటికి గతేడాది కి సంబందించిన బోనస్ డబ్బులు కూడా ఇప్పటివరకు పూర్తి స్థాయిలో ఎవరికి రాలేదన్నారు. గతేడాది ఇప్పటికి కలిపి రైతుల అకౌంట్లో జమచేయాలని ఆమె ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో హత్నూర తహసీల్దార్ పర్వీన్షేక్, మాజీ లేబర్ బోర్డు చైర్మన్, దేవేందర్రెడ్డి, హత్నూర పిఏసిఎస్ చైర్మన్ దుర్గా రెడ్డి, మాజీ హత్నూర ఎంపి వావిలాల నర్సింలు, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు అంబటి అర్జున్, శేఖర్ గౌడ్, పండుల రవికుమార్, చందా పూర్ గ్రామా మాజీ సర్పంచ్ కృష్ణ, అమ్రాది జగదీష్, దౌల్తాబాద్, పట్టణ బిఆర్ఎస్ అద్యక్షుడు అజ్మత్ అలీ ఐకేపి సిబ్బంది తదితరులుపాల్గొన్నారు.

## కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్

# చెక్కుల పంపిణీ



2 లో

# స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పకడ్బందీగా తయారు చేయాలి



**ప్రజాపక్షం/భూపాలపల్లి :** స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) పకడ్బందిగా తయారు చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి, అదనపు ఎన్నికల అధికారి లోకేష్ కు మార్ తెలిపారు. శని వారం హైదరాబాద్ నుండి అన్ని జిల్లాల ఎన్నికల అధి కారులు, రిటర్నింగ్ అధికారులతో స్పెషల్ ఇంటెన్సీవ్ రివిజన్ పై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ ఎస్.ఐ.ఆర్. నిర్వహణ కోసం చేప ట్టిన ప్రిపరేటరీ కార్యాచరణలో పురోగతి ఉండాలని, 2002 లో చేసిన ఎస్ఐఆర్. తో 2025 స్పెషల్ సమ్మరీ రివిజన్ ఓటర్ జాబితా మ్యాపింగ్ ప్రక్రియపై బూత్ స్థాయి అధికారుల చేస్తున్న ప్రక్రియను రిటర్నింగ్ అధి కారులు పర్యవేక్షణ చేస్తూ వేగవంతంగా పూర్తి చేయా లన్నారు. ఎస్ఐఆర్ నిర్వహణ కంటే ముందు ప్రతి పోలింగ్ కేంద్రం స్థాయిలో 2002 ఎస్.ఐ.ఆర్. డేటాను 2025 ఎస్ఐఆర్ డేటాతో పరిశీలన చేయా లని,ఈ రెండు జాబితాలలో కామన్ గా ఉన్న పేర్లు మినహాయించి 2002 తర్వాత ఓటరుగా నమోదైన వారి వివరాలను క్షేత్ర స్థాయిలో పరిశీలన చేసి ధృవీక రించాల్సి ఉంటుందని అన్నారు. జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ శర్మ మాట్లాడుతూ, ఎస్ఐ ఆర్ మ్యాపింగ్‌లో భాగంగా క్యాటగిరి ఏ ని బి.ఎల్.ఓ. యాప్ ద్వారా ధృవీకరిస్తామని, క్యాటగిరి సి, డి లింక్ ప్రక్రియ పూర్తి చేస్తామని తెలిపారు. ఈ.ఆర్.ఓ. కార్యా లయంలో ప్రత్యేకంగా బూత్ స్థాయి అధికారులను కేటాయించి త్వరిత గతిన మ్యాపింగ్ పూర్తి చేస్తామని అన్నారు. ఈ సమావేశంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, రెవెన్యూ డివిజన్ అధికారి రవి, తహ సిల్దార్ శ్రీనివాసు, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు అబ్బాస్, తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయం సంస్థ మాజీ చైర్మన్‌ను పరామర్శించిన గండ్ర గౌతమ్ రెడ్డి



**ప్రజాపక్షం/భూపాలపల్లి:** జయశంకర్ భూపా లపల్లి జిల్లా గ్రంథాలయం సంస్థ మాజీ చైర్మన్ బుర్ర రమేష్ హైదరాబాద్ సన్ సిటీలోని ఇళ్ళు షార్ట్ సర్క్యూట్ తో కాలిపోగా సంఘటన స్థలానికి చేరుకొని రాష్ట్ర యువజన నాయకులు, జిఎంఆర్ ట్రస్ట్ జనరల్ సెక్రటరీ గండ్ర గౌతమ్ రెడ్డి పరామర్శించారు.

## దొంగతనం కేసులో ఎఎన్ఎం అరెస్ట్

**ప్రజాపక్షం/దేవరుప్పుల :** మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో ఏఎన్ ఎంగా పనిచేస్తున్నటువంటి గుగులోతు ఝాన్సి ఈనెల 16న అర్ధరాత్రి పాఠశాలల ఉన్నటువంటి కంప్యూటర్‌ని దొంగలించడం జరిగిందని పాఠ శాల ప్రిన్సిపల్ పాలమాకుల సుకన్య పోలీస్ స్టేష న్‌లో ఫిర్యాదు చేయగా కేసు నమోదుచేసిన ఎస్ఐ సృజన్ కుమార్ ఆమెను అరెస్టుచేసి కోర్టుకు హాజరు పరిచినట్లు ఎస్ఐ తెలిపారు.

## పరమేశ్వర్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన పిఎంఆర్



**ప్రజాపక్షం/లింగాలఘ-ణపురం:** జనగామ జిల్లా, లింగాల ఘణపురం మం డలంలోని బండ్ల గూడెం, గ్రామానికి చెందిన, కాం గ్రెస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు, పోరెడ్డి మ ల్లారెడ్డి, హైదరాబాదులో ని, ఉప్పల్ నియోజకవర్గ ఇంచార్జ్, మందు ముల, పరమేశ్వర్ రెడ్డి, పుట్టిన రోజు సందర్భంగా శనివారం, వారినివాసంలో, పోరెడ్డి మల్లారెడ్డి, పుట్టినరోజు సందర్భంగా, శాలు వలతో సన్మానించి, పుష్పగుచ్ఛం అందజేసి శుభా కాంక్షలు తెలిపారు. పరమేశ్వర్ రెడ్డి, పుట్టినరో జులుఎన్నోజరుపుకోవాలనిదేవుని కోరారు.

# కోతుల నుంచి కాపాడాలని ధర్నా



**ప్రజాపక్షం/ములుగు:** కోతుల బారి నుండి ప్రజలు, పంట పొలాలను ర క్షించాలని డిమాండ్ చేస్తూ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో తహసీల్దారు కా ర్యాలయం ఎదుట ధర్నా నిర్వహిం చారు. అనంతరం తహసీల్దారు గిరి బాబు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రత్నం రాజేందర్ మాట్లాడుతూ మండలంలోని అనేక గ్రామాల్లో కోతుల సమస్యతో గడిచిన 10 సంవత్సరాల నుండి ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఇటీవల కేశవాపూర్ గ్రామంలో ఒక వ్యక్తి చెవి కొరికి తీసుకెళ్ళిందని ఈ రకంగా విద్యార్థుల టిఫిన్ బాక్సులు కూడా ఎత్తుకెళ్తున్నాయని అన్నారు. పంట పొలాలను కోతులు సర్వనాశనం చేస్తున్నాయని అన్నారు. పెరట్లో ఏ పంట వేసుకున్న, కూరగాయలు పెట్టుకున్న, పండ్ల చెట్లు పెట్టుకున్న నాశనం చేస్తున్నా యని అన్నారు. రైతులు కోతుల వలన పంట సాగు చేయలేని పరిస్థితి ఉందని అన్నారు. కోతులు ఉదయం నుండి సాయంత్రం ఏడు గంటల వరకు ఎవరు దొరికితే వారిపైన దాడులు చేస్తూ కొరుకుతున్నాయని రోడ్డుపై ప్రయాణించే ప్రయాణికులు సైతం కోతుల వలన ప్రమా దాలకు గురైన సందర్భాలు ఉన్నాయని అన్నారు. స్కూల్ పిల్లలు సైతం ధైర్యంగా టిఫిన్ బాక్సులు పట్టుకొని వ్యాన్ ఎక్కే పరిస్థితి లేదన్నారు. అందుకనే కోతులను ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్, రెవెన్యూ డిపార్ట్‌మెంట్ గ్రామపంచాయ తీలు సంయుక్తంగా కోతులను పట్టుకొని దట్టమైన అడవి ప్రాంతాల్లో వదిలివేయాలని అన్నారు. ప్రభుత్వం ఇప్ప టికైనా స్పందిచి కోతుల సమస్యకు శాశ్వత పరిష్కా రాన్ని తీసుకునే విధంగా తగు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి అలువాల ఐలయ్య, రెడ్డి రామస్వామి, నీలం కొము రయ్య, సాంబయ్య, బైరం భద్రయ్య పాల్గొన్నారు.

# అద్దె బస్సులపై అధికారుల నజర్

### కర్నూల్ బస్సు ఘటనతో చర్యలు చేపట్టిన రవాణా శాఖ అధికారులు

**ప్రజాపక్షం/గూడూరు:** అద్దె బస్సులపై అధికారులు నజర్ పెట్టారు. ఆంధ్రప్రదేశ్ కర్నూల్ బస్సు ఘటనతో ఉలిక్కిపడ్డ మహబూబాబాద్ రవాణా శాఖ అధికారులు ట్రావెల్స్‌లో నడుస్తున్న పాత వాహనాలపై చర్యలు చుప ట్టడం జరిగింది.వివరాల్లోకి వెళితే హైదరాబాద్ నుండి బెంగళూరు వెళ్లె కావేరి ట్రావెల్స్ బస్సు కర్నూలు జిల్లాలో జరిగిన రోడ్డు ప్రమాదంలో బైకును ఢీ కోట్టిన బస్సు అగ్ని ప్రమాదానికి గురై ప్రమాద ఘటనలో 19 మంది సజీవ దహనం అయిన సంఘటన తెలి సిందే.దీంతో ఒక్కరిగా ఉలిక్కిపడ్డ మహబూబాబాద్ రవాణా శాఖ అధాకారులు జిల్లాలో ఎన్ని ట్రావెల్స్‌కు సంబంధించిన బస్సులు నడుస్తున్నాయో లెక్కతీస్తు న్నారు.ఇందులో ఎన్ని బస్సులు కాలించిలినవి ఎన్ని బస్సులు ఫీట్నెస్‌తో నడుస్తున్నాయి ఆయా తదితర వివ రాలను తెలుసుకొని చర్యలు చేపడుతున్నారు.తప్ప షరా మామూలగానే చూసి చూడనట్లు వదిలేస్తున్నారని ప్రజల వాదన ప్రభుత్వ అధికారులపై ఈఘటన జరిగిన ప్పుడు కఠన చర్యలు తీసుకుంటే తప్ప ఎప్పటి కప్పుడు తనిఖీలు చేరని ప్రజలు విమర్శిస్తున్నారు.

# మెడికవర్‌లో మరోసారి ఠాగూర్ సినిమా సీన్ రిపీట్

### ఆసుపత్రి ఎదుట ఆందోళనకు దిగిన మృతుడి బందువులు




**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** హనుమకొండ హం టర్ రోడ్ లోని మెడికవర్ ప్రైవేట్ ఆసుపత్రిలో మరోసారి ఠాగూర్ సినిమా సీన్ రిపీట్ అయింది.అప్పటికే మృతి చెందిన వ్యక్తికి ట్రీట్మెంట్ చేస్తున్నామంటూ రెండు లక్ష లు ఆసుపత్రి యాజమాన్యం వసూలు చేసిన ఘటన వె లుగులోకి వచ్చింది. బాధితుల వివరాల మేరకు వరంగ ల్ జిల్లా చెన్నారావుపేట మండలానికి చెందిన మహేష్ అనే వ్యక్తి నిన్న గడ్డి మందు తాగి మెడికేవర్ ఆసుపత్రిలో అడ్మిట్ అవ్వగా.. తమ కుమారుడు అప్పటికే మృతి చెం దిన ఆ విషయం తమకు తెలియకుండా.. శుక్రవారం ల క్ష రూపాయలు, శనివారం లక్ష రూపాయలు వసూలు చేశారని తెలిపారు. విషయం తెలియడంతో మృతుడి బందువులు, బాధితులు ఆస్పత్రి ఎదుట ఆందోళనకు ది గారు. విషయం బయటికి వెళ్లడంతో అప్రమత్తమైన ఆసు పత్రి సిబ్బంది బంధువులను మభ్యపెట్టి మృతి దేహాన్ని ఇస్తాము కాని మిగిలిన డబ్బులు చెల్లించాలని ఒత్తిడి చే స్తున్నారని కుటుంబీకులు తెలిపారు. ఇటీవల కాలంలో మెడికవర్ ప్రైవేట్ ఆసుపత్రిలో వరుసగా ఇటువంటి ఘ టనలు జరుగుతున్న జిల్లా వైద్యశాఖ అధికారులు ఎందు కుచర్యలు తీసుకోవడం లేదని పలువురు ప్రశ్నిస్తున్నారు.

## కెయు పరిశోధనా స్కాలర్‌కు సోషల్ వర్క్‌లో పిహెచ్‌డి

**ప్రజాపక్షం/కెయు క్యాంపస్ :** కాకతీయ విశ్వవిద్యాలయం సోషల్ వర్క్ విభాగానికి చెందిన రీసెర్చ్ స్కాలర్ బత్తినీ వాణి సోషల్ వర్క్‌లో డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ (పిహెచ్‌డి) డిగ్రీకి అర్హత సాధించినట్లు కాక తీయ విశ్వవిద్యాలయ పరీక్షల కంట్రోలర్ కార్యాలయం ప్రకటిం చింది."తెలంగాణ రాష్ట్ర ఐటిడిఎలోని ఏటూరునాగారంలో కోయ తెగ మహిళలలో ఆరోగ్యాన్ని కో రుకునే ప్రవర్తన ఒక అధ్యయనం" అనే ఆమె డాక్టరల్ థీసిస్‌లో ఏటూరునాగారం ప్రాంతంలోని కోయ గిరిజన మహిళల ఆరోగ్య సంరక్షణ విధానాలు ప్రవర్తనా అంశా లను అన్వేషించారు. కాకతీయ విశ్వవిద్యాలయంలోని సోషియా లజీ అండ్ సోషల్ వర్క్ విసి ప్రొఫెసర్ టి. రమేష్ (రిటైర్డ్) పర్యవేక్ష ణలో ఈ పరిశోధన జరిగింది. ఈ సందర్భంగా వాణి పిహెచ్‌డి అర్హ తలను విజయవంతంగా పూర్తి చేసినట్లు పరీక్షల కంట్రోలర్ అధికా రికంగా ప్రకటిస్తూ ప్రెస్ నోట్ విడుదల చేశారు. నోటిఫికేషన్ కాపీ లను రిజిస్ట్రార్, యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యుజిసి), యూనివర్సిటీ న్యూస్, ఇతర సంబంధిత అధికారులకు రికార్డు, ప్రచురణ కోసం పంపారు.ఈ విజయం కాకతీయ విశ్వవిద్యా లయం విద్యా నైపుణ్యం, సామాజిక పరిశోధనలకు, ముఖ్యంగా గిరి జన, సమాజ సంక్షేమ రంగంలో నిరంతర సహకారాన్ని హైలైట్ చేస్తుందని వాణి తెలిపారు.

## బిట్స్ స్కూల్ టీచర్‌పై దాడి చేసిన వ్యక్తిపై కేసు నమోదు

### భూపాలపల్లి సిఐ నరేష్ కుమార్



**ప్రజాపక్షం/భూపాలపల్లి :** బిట్స్ స్కూల్ టీచర్‌పై దాడి చేసిన శ్యాం లాల్ అనే వ్యక్తిపై కేసు నమోదు చేయడం జరిగినదని భూపాల పల్లి సిఐ నరేష్ కుమార్ తెలి పారు. బిట్స్ స్కూల్ లో పిఈటి టీచర్ విద్యార్థులను వేధిస్తున్నాడ నేది ఇబ్బంది పెట్టిన విషయమై మాకు స్కూల్ విద్యార్థులు, వారి తల్లిదండ్రుల నుండి ఎటువంటి ఫిర్యాదు రాలేదని తెలిపారు. విద్యా ర్థులను వేధిస్తున్న సమస్య పైఏదైనా విద్యార్థులు వారి తల్లిదండ్రులు భూపాలపల్లి షీ టీంకు ఫిర్యాదు చేయవచ్చని పేర్కొన్నారు. ఈ విష యంపై చట్టపరమైన చర్య తీసుకుంటామని తెలిపారు.విద్యార్థి సంఘాలు విద్యార్థుల సమస్యలపై ప్రజాస్వామ్య పద్ధతిలో మాత్రమే నిరసన కార్యక్రమాలు నిర్వహించుకోవాలని, సంబంధిత అధికారు లకు ఫిర్యాదు చేసుకోవాలని ఆయన సూచించారు. విద్యాసంస్థలపై దాడి చేసి ఆస్తి నష్టం లేదా విద్యాసంస్థలలో పనిచేస్తున్న సిబ్బందిపై భౌతిక దాడులకు పాల్పడిన యెడల చట్టపరంగా చర్య తీసుకుంటా మని హెచ్చరించారు. పాఠశాల,కళా శాల, హాస్టల్, విద్యార్థిని విద్యార్థులను ఎవరైనా ఇబ్బంది పెడితే వారు డయల్ 100 తో పాటుగా క్రింది నెంబర్లకు సంప్రదించగలరు. భూపాలపల్లి CI:8712658110 భూపాలపల్లి SI:8712658120, 8712658121 భూపాలపల్లి పోలీస్ స్టేషన్:8712658142 భూపాలపల్లి షీ టీమ్:8712658162.

## కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ

### స్థానిక ఎమ్మెల్యే చింతాప్రభాకర్



**ప్రజాఫక్షం/ సంగారెడ్డి :** సంగారెడ్డి పోతిరెడ్డి పల్లి చౌరస్తా పిఎస్ఆర్ గార్డెన్ పంక్షన్ హాల్‌లో సంగా రెడ్డి నియోజకవర్గానికి సంబందించిన కళ్యాణ లక్ష్మి ,షాదీముబారక్ చెక్కుల పంఫిణి కార్యక్ర మంలో ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అర్హులైన లబ్దిదారులకు చెక్కులను మంతి దామో దర్ రాజనర్సింహాతో కలసి ఎమ్మెల్యే చింతాప్రభాకర్ అందజేశారు. అమరులైన లబ్దిదారుల నె లల తరబడి చెక్కుల కోసం ఎదురుచూ సున్నారని నిధుల విడుదల లో ప్రభుత్వం జాప్యం చేస్తోందని చింతాప్రబాకర్ తెలిపారు. చె క్కుల పంపిణీ కార్యక్రమం ఆలస్యం అయినందున చింతిస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఆలస్యం కాకుండా చెక్కుల పంఫిణి చేయాలని సూచించారు. టిజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులు ,అదికారులు , లబ్దిదారులు పాల్గొన్నారు.

## నూతన వస్త్రాలంకరణలో పాల్గొన్న బిఆర్ఎస్ నాయకులు

**ప్రజాపక్షం/దేవరుప్పుల:** దేవరుప్పుల గ్రామంలోని దాదాసాహెబ్ కాలనీ (కాశవాడ)కు చెందిన బీఆర్ఎస్ పార్టీ కార్యకర్త షేక్ హైదర్ కూతురి నూతన వస్త్రాలంకరణ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు తీగల దయాకర్‌గౌడ్ పాల్గొని వారిని ఆశీర్వదించారు. వారి వెంట బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు లోడంగి వెంకటేశ్వర్లు, బబ్బూరి యాదగిరి, షేక్ కమల్, గొడిశాల యాకయ్య, తదితరులు పాల్గొన్నారు.

## క్రికెట్ టోర్నీకి టీ- షర్టులు స్పాన్సర్ చేసిన బుద్దార్థి నవీన్

**ప్రజాపక్షం/మల్లూర్:** మండలంలోని వల్లెం కుంటలో మొట్టమొదటి సారిగా నిర్వహిస్తున్న మల్లూర్ క్రికెట్ లీగ్ టోర్నీ లో ఆడుతున్న 11 మంది టీం క్రీడాకారులకు శనివారం యువ జనతా ఫౌండేషన్ ప్రెసిడెంట్, హై కోర్టు న్యాయవాది బుద్దార్థి నవీన్ టీ షర్ట్స్ స్పాన్సర్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, క్రీడలు ఆడటం వల్ల మానసిక ఉల్లాసంతో పాటు ఆరోగ్యం మెరుగు పరిచేందుకు, వ్యూహాత్మక ఆలోచనలు పెంపొందుతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు సింగన వేణి సంతోష్, నార రాజశేఖర్, నవీన్ సలాడీ క్రీడాకారులు పాల్గొన్నారు.

## గాలికుంట వ్యాధి నివారణపై రైతులు దృష్టి పెట్టాలి

**ప్రజాపక్షం/పాలకుర్తి:** గాలికుంట వ్యాధి నివారణపై రైతులు దృష్టి పెట్టి పశుసంపదను కాపాడుకోవాలని చెన్నూరు పశువైద్యాధికారి డాక్టర్ రమ్య రైతులకు సూచించారు. శనివారం మండలంలోని తీగారం గ్రామంలో పశుగణాభివృద్ధి పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఉచిత గాలి కుంట వ్యాధి నివారణకు వ్యాధుల చికిత్స శిబిరాన్ని ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ లింగ నిర్ధారణ వీర్యంతో కృత్రిమ గర్భధారణ చేయించినచో ఆడదూడలు మాత్రమే పుడతాయన్నారు. ఉచిత వైద్య శిబిరంలో పశువులకు గాలి కుంట వ్యాధి పరీక్షలు నిర్వహించి 180 పశువులకు టీకాలు వేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జూనియర్ పశువైద్యాధికారి బి శివప్రసాద్, గోపాలమిత్రులు, రైతులు పాల్గొన్నారు.

## ఘనంగా నాగుల చవితి వేడుకలు

**ప్రజా పక్షం/నెక్కొండ:** భక్తి శ్రద్ధల నడుమ శనివారం నాగుల చవితి పండుగ వేడుకలను నెక్కొండ మండల వాసులు ఘనంగా జరుపుకున్నారు. అనంతరం గ్రామాల్లోని పుట్టల వద్దకు వెళ్లి నాగదేవతలకు పాలు, పసుపు, కుంకు సమర్పించి పూజలు చేశారు. నాగమయ్య ఆశీస్సులతో కుటుంబానికి క్షేమం కలగాలని, సర్పదోషాలు తొలగాలని మహిళలు మనసారా ప్రార్థించారు. పుట్టల చుట్టూ పూలు, ఆకులతో అలంకరణలు చేసి మంగళహారతులు ఇచ్చి పంచామృతం సమర్పించారు. చిన్నారులు పెద్ద సంఖ్యలో పూజల్లో పాల్గొన్నారు. సర్ప దోషం, నాగ దోషం, కాల సర్ప దోషం కృతజ్ఞోత్సవం ఉన్న వారు దోషం లేకుండా మళ్లీ దేవసేన సమేత సుబ్రమణ్యస్వామి నాగదేవత, నాగమ్మలకు పూజిస్తారన్నారు. సుబ్రహ్మణ్య అష్టకం పఠారాయణం చేస్తూ వారికి ఉన్న దోషాలు తొలగిపోవడం కోసం నాగదేవత, నాగమయ్యలకు పూజలు నిర్వహించారు.

# రామప్ప శిల్పకళా నైపుణ్యం అద్భుతం



**ప్రజాపక్షం/వెంకటాపూర్ :** రామప్పలోని ప్రతి ఒక్క శిల్పం ఆనాడు నిర్మించిన కాకతీయుల కళ నైపుణ్యానికి అద్దం పడుతుందని త్రిపుర ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ చైర్మన్ హేమంత్ వర్మ పేర్కొన్నారు.వరంగల్ లో ఉన్న పర్యాటక క్షేత్రాలను వీక్షించడానికి రెండు రోజుల పర్యటనలో భాగంగా శనివారం త్రిపుర ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ చైర్మన్ హేమంత్ వర్మ దంపతులు హన్మకొండ, నక్కలగుట్టలోని హరిత కాకతీయ హోటల్ కు విచ్చేసినారు . ముందుగా వారికి ఎన్పీడీసీఎల్ డైరెక్టర్ హెచ్ఆర్డి సి. ప్రభాకర్ పుష్ప గుచ్ఛముతో ఆహ్వానం పలికారు . అనంతరం వెంకటపురంలోని పాలంపేట గ్రామములోని రామప్ప దేవాలయాన్ని త్రిపుర ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ సందర్శించారు . ముందుగా శ్రీ రామలింగేశ్వర స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం పూజారులు వారిచే శ్రీ రామలింగేశ్వర స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు . అనంతరం గైడ్ రామప్ప చరిత్రను వివరించారు . చైర్మన్ హేమంత్ వర్మ మాట్లాడుతూ రామప్ప శిల్పాలలో కళాత్మక వైభవం ఉట్టిపడుతున్నట్లు నిర్మించారని అన్నారు . యునెస్కో గౌరవం దక్కిన రామప్ప రాతిపై చెక్కిన ఇక్కడి శిల్పాల్లో జీవకళ ఉట్టిపడుతోందని పేర్కొన్నారు . చరిత్ర భవిష్యత్ తరాలకు ఎన్నో అంశాలను తెలియజేస్తుందని చెప్పారు. జీవకళ ఉన్న శిల్పకళాకృతులకు మరో రూపమే రామప్ప అని కితాబు నిచ్చారు. ఎంతో ఘన చరిత్ర గల రామప్పను సందర్శించడం చాలా సంతోషంగా ఉందన్నారు. అనంతరం లక్నవరం సస్పెన్షన్ వంతెన పై విహరిస్తూ ప్రకృతి అందాలను ఆస్వాదించారు.ఈ కార్యక్రమంలో ఎన్పీడీసీఎల్ డిఈ ఆపరేషన్ ములుగు పులుసం నాగేశ్వర్ రావు, ఏడిఈ వేణు గోపాల్ , విజిలెన్స్ ఎస్ఐ పురుషోత్తం, ఏ.ఈ రమేష్, కిషోర్ ,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు .

# కాళేశ్వరంలో ఘనంగా నాగుల చవితి వేడుకలు



**ప్రజాపక్షం/కాళేశ్వరం:** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన కాళేశ్వరంలో శనివారం నాగుల చవితి వేడుకలు ఘనంగా జరిగాయి.గుండం చెరువు కట్ట సమీపంలో గల నాగుల పుట్ట వద్దకు భారీ సంఖ్యలో తరలి వచ్చిన స్థానిక మహిళలు,భక్తులు నాగులమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. నాగుల పుట్ట ప్రాంగణం వద్దకు ఉదయం నుండే బారులు తీరిన మహిళలు నాగులమ్మకు విశేష పూజలు నిర్వహించి అనంతరం నాగుల పుట్టల్లో పాలు పోసి నైవేద్యంగా పండ్లు, గుడ్లు, చలిమిడి పదార్థాలు సమర్పించారు. తమ కుటుంబాలపై నాగులమ్మ అనుగ్రహం ఎల్లవేళలా అందించాలని ఈ సందర్భంగా నాగులమ్మను వేడుకున్నారు. ముందుగా దేవస్థానం ఆధ్వర్యంలో ఆలయ అర్చక బృందం నాగుల పుట్ట వద్ద ప్రత్యేక పూజలు చేసి నాగుల పూజలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ మహేష్, సీనియర్ అసిస్టెంట్ చంద్రశేఖర్, ఆలయ మాజీ ధర్మకర్త మెంగాని అశోక్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కామిడి శ్రీనివాస్ రెడ్డి,ఆలయ అర్చకులు,సిబ్బంది, స్థానికులు,భక్తులు పాల్గొన్నారు.

## జిల్లాను పారిశ్రామికంగా అభివృద్ధి చేసి నిరుద్యోగ సమస్యను పరిష్కరించాలి




**ప్రజాపక్షం/జనగామ:** జనగామ జిల్లాను పారిశ్రామికంగా అభివృద్ధి చేసి నిరుద్యోగ సమస్యను పరిష్కరించాలని సిఐటియు జనగామ జిల్లా కార్యదర్శి సుంచు విజేందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం సిఐటియు జిల్లా కార్యాలయంలో సుధాకర్ అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సందర్భంగా విజేందర్ మాట్లాడుతూ జనగామ జిల్లాను పారిశ్రామికంగా అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందన్నారు. జిల్లాలో 50 మందికి ఉపాది కల్పించే పరిశ్రమలు లేవని, పెద్ద ఎత్తున ఉపాధి కల్పించే పరిశ్రమలు ఏర్పాటు చేయాలన్నారు. జనగామకు చెందిన నిరుద్యోగులు హైదరాబాద్ లాంటి నగరాలకు ప్రతి రోజు దినసరి కూలీలుగా వెళ్లి వివిధ పనులు చేస్తున్నారన్నారు. డిగ్రీ, పిజి చదివిన వారు సైతం గోడలకు సున్నాలు వేయడం, షాపుల్లో పనిచేయడం వంటి పనులు చేస్తున్నారని వారికి ఉపాధి కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. నాలుగు లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేయాలన్నారు. అనంతరం పట్టణ నూతన కమిటీ ఎన్నిక జరగగా కన్వీనర్‌గా బూడిద ప్రశాంత్, సభ్యులుగా పెద్దగళ్ల సుధాకర్, కచ్చగల్ల వెంకటేష్ మల్లేష్‌రాజ్, ఎండి మునీర్, శివరాత్రి రాజు, ఉపేందర్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## అమెరికాలో పుల్బ్రైట్ శిక్షణను పూర్తి చేసిన మరిపెడ ఉపాధ్యాయుడు



**ప్రజాపక్షం/మరిపెడ:** మరిపెడ మండలంలోని తెలంగాణ మోడల్ పాఠశాలలో ఇంగ్లీషు బోధన చేస్తున్న ఉపాధ్యాయుడు సోన్‌బోన్ ఆంథని డిసోజా అమెరికా లోని నార్త్ కరోలైనా యూనివర్సిటీ, గ్రీన్స్‌బోరోలో నిర్వహించిన పుల్బ్రైట్ టీచింగ్ ఎక్సలెన్స్ అండ్ అచీవ్‌మెంట్ కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేశారు.భారతదేశం నుండి ఎంపికైన కేవలం ఏడుగురు ఉపాధ్యాయుల్లో శ్రీ డిసోజా ఒకరు. ఈ ఆరు వారాల శిక్షణ కార్యక్రమం సెప్టెంబర్ 10 నుంచి ఈనెల 27, వరకు జరిగింది. శిక్షణలో భాగంగా 130 గంటల అకడమిక్ శిక్షణ, 40 గంటల ఫీల్డ్ అనుభవం, 40 గంటల సివిక్స్ మరియు సాంస్కృతిక కార్యకలాపాలు జరిగాయి.శిక్షణ అనంతరం ఆయనకు అమెరికా విదేశాంగ శాఖకు చెందిన బ్యూరో ఆఫ్ ఎడ్యుకేషనల్ అండ్ కల్చరల్ అఫైర్స్ మరియు పుల్బ్రైట్ ఫారిన్ స్కాలర్‌షిప్ బోర్డు నుండి సర్టిఫికెట్ అందజేశారు.ఈ సాధనతో శ్రీ డిసోజా తెలంగాణ విద్యావ్యవస్థకు గర్వకారణమయ్యారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు ప్రధానోపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

## ఛీఫ్ జస్టిస్ బిఆర్ గవాయ్‌పై దాడి జరిపిన రాకేష్ కిషోర్‌ను అరెస్ట్ చేయాలి



**ప్రజాపక్షం/జనగామ:** సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి భూషన్ రామకృష్ణ గవాయ్‌పై దాడి జరిపిన రాకేష్ కిషోర్‌ను వెంటనే అరెస్ట్ చేయాలని ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, జిల్లా ఇంఛార్జీ బోడ సునీల్ మాదిగ డిమాండ్ చేశారు. శనివారం జనగామలోని ఎంఎస్‌పి అధ్యక్షులు గద్దల కిషోర్‌కుమార్ అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సందర్భంగా బోడ సునీల్ మాదిగ మాట్లాడుతూ బిఆర్ గవాయ్‌పై దాడి అమానుషమన్నారు. దళితులు ఉన్నత స్థానంలో కూర్చోవడం కొంతమంది అగ్రకులాల వారికి గిట్టడం లేదన్నారు. చీఫ్ జస్టిస్‌పై జరిగిన దాడి భారత దేశం, రాజ్యాంగంపై జరిగిన దాడిగా చూడాలన్నారు. రాకేష్‌కిషోర్‌ను అరెస్ట్ చేయాలని డిమాండ్ చేస్తూ నవంబర్ 1న హైదరాబాద్‌లో జరిగే దళిత ఆత్మగౌరవ నిరసన ప్రదర్శనను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో విహెచ్‌పిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదరేఖ్య తాళ్లపల్లి కుమార్, రాష్ట్ర ఉపాధ్యక్షులు వీరు నగేష్, ఎంఎస్‌పి జిల్లా అధికార ప్రతినిధి సందెన రవీందర్, ఎంఆర్‌పిఎస్ నాయకులు మహేష్, గువ్వల రవి, కొంపల్లి అంబేద్కర్, మచ్చ అబ్బయ్య, ఇరుగు కృష్ణమూర్తి, సుంచు సురేందర్, తాళ్లపల్లి ఎల్లయ్య, జేరిపోతుల రఘు పాల్గొన్నారు.

## నాగుల చవితి వేడుకలు



**ప్రజాపక్షం/మంగపేట:** మండలం వాగొడ్డు గూడెం గ్రామపంచాయతీ పరిధిలో గల లక్ష్మీ నర్సాపూర్ గ్రామంలో వెలిసిన శ్రీ నాగులమ్మ ఆలయంలో శనివారం నాగులచవితి వేడుకలు ఘనంగా నిర్వహించారు నాగుల చవితి పండగను పురస్కరించుకుని చుట్టూ పక్కల గ్రామాల నుండి పెద్ద సంఖ్యలో భక్తులు తెల్లవారు జామునుండే ఆలయానికి చేరుకుని భక్తిశ్రద్ధలతో ఆలయ ప్రాంగణంలో ఉన్న శ్రీ నాగులమ్మ పుట్టకు కంకనాగుల పుట్టకు ప్రత్యేక పూజలు చేసి పాలు పండ్లు గ్రుడ్లు రకరకాల పిండి వంటలు నైవేద్యంగా సమర్పించారు. అనంతరం శ్రీ నాగులమ్మ అమ్మవారిని భక్తులు దర్శించుకొని పూజలు చేశారు. ఆలయ ప్రధాన పూజారి బాడిశ రామకృష్ణ, స్వామీజీ తీర్థ ప్రసాదాలు భక్తులకు అందజేశారు.

## డిఐఇఒకు ఘనంగా సన్మానం



**ప్రజాపక్షం/జనగామ టౌన్:** జిల్లా ఇంటర్ విద్యా అధికారి కల్లూరి జితేందర్‌రెడ్డిని ఒకేషనల్ ఒప్పంద అధ్యాపకులు ఘనంగా సన్మానించారు. శనివారం కలెక్టరేట్‌లోని జిల్లా ఇంటర్ విద్య కార్యాలయంలో జితేందర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా జనగామ జిల్లాలోని వివిధ కళాశాలలకు చెందిన ఒకేషనల్ ఒప్పంద అధ్యాపకులు కలిసి పలు సమస్యలపై వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఉత్తమ ప్రిన్సిపల్ అవార్డు గ్రహిత అయిన డీఐఈవో, దేవరుప్పుల జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ కల్లూరి జితేందర్‌రెడ్డిని శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛాన్ని అందించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఒకేషనల్ అధ్యాపకులు బిల్ల శంకర్ మాట్లాడుతూ రెగ్యులర్ కాకుండా మిగిలిపోయిన ఒకేషనల్ ఒప్పంద అధ్యాపకులు కోర్టులలో పోరాడుతున్న విషయాలను డీఐఈవోకు తెలియజేయడం జరిగిందని తమసమస్యలను పరిష్కరించాని కోరడం జరిగిందన్నారు.

# ప్రభుత్వ విధానాలతో ఆర్థిక సంక్షోభంలో రైతాంగం

**ప్రజాపక్షం/ వరంగల్ :** ఆరుగాలం కష్టించి, అప్పులు తెచ్చి, పెట్టుబడి పెట్టిన రైతులు ప్రకృతి వైపరీత్యాలను తట్టుకొని, పంటలు పండిస్తే సరైన మద్దతు ధర కల్పించకుండా పరోక్షంగా మార్కెట్ దోపిడికి సహకరిస్తూ రైతాంగాన్ని అప్పుల ఊబిలోకి నెట్టివేస్తున్నారని అందుకు ప్రత్యక్ష నిదర్శనమే యాసంగి వరి ధాన్యం బోనస్ రైతుల ఖాతాలో జమ చేయకపోవడమేనని అఖిల భారత రైతు సమాఖ్య (ఏఐకేఎఫ్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్ అన్నారు. అఖిల భారత రైతు సమాఖ్య (ఏఐకేఎఫ్) ఆధ్వర్యంలో రైతుల యాసంగి వరి ధాన్యం బోనస్ తక్షణమే చెల్లించాలని, సకాలంలో వరి పత్తి మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని, మార్కెట్ దోపిడిని అరికట్టాలని డిమాండ్ చేస్తూ వరంగల్ కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించి ప్లే కార్డ్స్ ప్రదర్శిస్తూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. అనంతరం కలెక్టరేట్ కార్యాలయ అధికారికి మెమోరాండం అందించారు.ఈ సందర్భంగా ఏఐకేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మాది రైతు ప్రభుత్వం అని చెబుతూ ఆచరణలో అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నదని, సన్నధాన్యం పండించిన రైతులకు క్వింటాకు రూ. 500 రూపాయల బోనస్ ఇస్తామని చెప్పి, గత యాసంగిలో కొనుగోలు కేంద్రాల ద్వారా మూడు లక్షల టన్నుల ధాన్యాన్ని లక్షలాది మంది రైతుల వద్ద సేకరించి నాలుగు నెలలు దాటిన రైతులకు రావలసిన 1168 కోట్ల రూపాయల బోనస్ డబ్బులను మాత్రం రైతులకు ఇవ్వకపోవడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఎమ్మెల్యేలు, మంత్రులు, ప్రభుత్వ యంత్రాంగం సకాలంలో జీతాలు అలవెన్సు తీసుకుంటూ అన్నం పెట్టే అన్నదాతలకు మాత్రం రావాల్సిన డబ్బులను ఇవ్వకపోవడం అన్యాయమన్నారు. వర్షాకాలం వరి ధాన్యం సైతం చేతికి అందే స్థితిలో ఉన్నదని ఇలాంటి పరిస్థితుల్లో తక్షణమే రైతుల బోనస్ డబ్బులను అందించాలని, లేకపోతే రైతులను సమీకరించి ఎమ్మెల్యేలు, మంత్రుల ఇళ్లను ముట్టడించక తప్పదని హెచ్చరించారు. మద్దతు ధర కన్నా తక్కువ కొనుగోలు చేసే వ్యాపారులపై, దళారులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు




సంఘం జిల్లా కోశాధికారి సింగతి మల్లికార్జున్ సహాయ కార్యదర్శి గోనె రామచందర్ రైతు ప్రజా సంఘాల రాష్ట్ర జిల్లా నాయకులు నర్ర ప్రతాప్ వంగల రాగసుధ మాలోత్ సాగర్ సుంచు జగదీశ్వర్ ముక్కెర రామస్వామి గుగులోత్ అరుణ్ నాయక్ ఐతమ్ నాగేష్ శివ కుమారస్వామి బుడిమే సురేందర్ కలకోట్ల యాదగిరి ఎల్లబోయిన రాజు గణిపాక ఓదెలు సింగారపు దాసు జక్కా అశోక్ విజయ రాంబాబు మల్లయ్య లతో పాటు వందలాది మంది రైతులుపాల్గొన్నారు.

## ఐక్యరాజ్యసమితి దినోత్సవ వేడుకలు




**ప్రజాపక్షం/ వరంగల్:** వరంగల్ పట్టణంలోని కొత్తవాడ ప్రగతి హై స్కూల్ పాఠశాలలో ఐక్యరాజ్యసమితి దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు చందర్ బాబు, నందాల అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా విచ్చేసిన(సియూకెఏఐ)ఢిల్లీ , వైస్ ప్రెసిడెంట్ గోకా రామస్వామి హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రధాన వక్తగా బోర్డు ఆఫ్ స్టడీస్, చరిత్ర మరియు పర్యాటక నిర్వహణ విభాగం చైర్మన్, ప్రొఫెసర్ కె. విజయబాబు మాట్లాడుతూ విద్యే భవిష్యత్తును మలిచే శక్తి అని పేర్కొన్నారు. విద్య, సమానత్వం, ప్రపంచ శాంతి, అభివృద్ధికి ఐక్యరాజ్యసమితి విలువలు ఎంత ముఖ్యమో వివరించారు. గౌరవ అతిథియునైటెడ్ నేషన్స్ రిసోర్సెస్ సెంటర్ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ ధర్మపురి రాజగోవిందు మాట్లాడుతూ విద్యార్థులు ప్రపంచ దృష్టితో ఆలోచించి, స్థానిక స్థాయిలో బాధ్యతతో వ్యవహరిస్తే నిజమైన మార్పు సాధ్యమవుతుందని తెలిపారు. విద్యార్థులు ఎడ్యుకేషన్ షేప్స్ ద ఫ్యూచర్, వరల్డ్ పీస్ అంశాలపై ప్రసంగాలు, సభ్యులపై చిత్రలేఖన ప్రదర్శనలు ప్రదర్శించి అందరి ప్రశంసలు పొందారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నందాల కవిత, రాణి, శ్రీనివాస్, పృధ్వి, రాజు, శైలజా, జ్యోతి, సంధ్యారాణి, స్వప్న, స్వాతి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## లంబాడీ జెఏసి నూతన గ్రామ కమిటీల ఎన్నిక






**ప్రజాపక్షం/ఖానాపూర్:** ఖానాపురం మండలంలోని నర్సంపేట నియోజకవర్గ లంబాడీ జేఏసి కన్వీనర్ డాక్టర్ జాటోత్ ఉదయ్ సింగ్ నాయక్ ఆదేశానుసారం ఖానాపురం మండల లంబాడి జేఏసి కమిటీ అధ్యక్షులు గుగులోతు కిషన్ నాయక్, లంబాడి మండల సలహాదారులు నాయకులు జాటోత్ బాలు నాయక్, జాటోత్ సదర్ లాల్, బాధవత్ బాలకిషన్‌ల ఆధ్వర్యంలో బండమీది మామిడి తండా, బుధరావుపేట ధరావుపేట తండా, బోడియా తండా గ్రామాలలోని లంబాడి జేఏసి నూతన కమిటీని శుక్రవారం ఎన్నుకున్నారు. బండమీది మామిడితండా గ్రామ కమిటీ అధ్యక్షులుగా బానోతు వీరన్న నాయక్, ఉపాధ్యక్షులుగా బానోతు గణేష్ నాయక్, కోకన్వీనర్‌గా బోడ రవి నాయక్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో బానోత్ బాలాజీ నాయక్, బోడ రవి నాయక్, బోడ హరిలాల్ నాయక్, జరుపుల రాజ్‌కుమార్ నాయక్, బోడ శ్రీను, నునావత్ కీమా నాయక్, బోడ వెంకన్న, అంగోత్ మోతిలాల్, తండావాసులు పాల్గొన్నారు. బుధరావుపేట ధరావుపేట, బోడియా తండా గ్రామ కమిటీ అధ్యక్షులుగా బానోత్ రాంబాబు నాయక్, ఉపాధ్యక్షులుగా బానోత్ నగేష్ నాయక్, ప్రధాన కార్యదర్శి బానోత్ రాజేందర్ నాయక్, కార్యదర్శి లకావత్ యాకన్న నాయక్, కోకన్వీనర్ బానోత్ నరేందర్ నాయక్, డి శంకర్, బి చందులాల్, వెంకన్న నాయక్, తండావాసులు పాల్గొన్నారు

## ఘనంగా నాగుల చవితి పండుగ వేడుకలు

ప్రజాపక్షం/మహబూబాబాద్:నాగుల చవితి పండుగ సందర్భంగా మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని 36వ వార్డులో నాగేంద్ర స్వామి గుడి వద్ద వేలాది మంది మహిళలు భక్తులు పాల్గొని నాగేంద్ర స్వామిని దర్శించుకుని పుట్టలో పాలు పోసి భక్తిశ్రద్ధలతో భగవంతుని వేడుకోవడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సిపిఐ మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి అజయ్ సారథి రెడ్డి నాగేంద్ర స్వామి గుడి కమిటీ బాధ్యుడు నీలం శ్రీనివాస్ నువ్వు మాట్లాడుతూ ఈ ప్రాంతంలో వేలాది మంది మహిళలు పాల్గొంటున్నారని వీరందరికీ శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే మురళి నాయక్ ఎంపీ బలరాం నాయక్ సహకారం అందించి గుడి అభివృద్ధికి తోడ్పడాలన్నారు గుడి ఎండోమెంట్లో ఏర్పాటు చేసేందుకు ఇక్కడున్నటువంటి అధికారులు ప్రజాప్రతినిధులు



కృషి చేయాలని తెలిపారు ఈ సందర్భంగా అభివృద్ధికి కృషి చేస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో శీలం శ్రీనివాస్ విద్యాసాగర్ గుంటి శ్రీధర్ వెంకటేశ్వర్లు పెరుగు కుమార్ రేశ పల్లి నవీన్ గాదం శ్యాంప్రసాద్ యాదవ్ సరోజినీ పెరుగు మనోహర్ పల్లవి మాధవి శోభ తదితరులు మహిళలు గుడి బాధ్యులు పాల్గొన్నారు

## మున్సిపల్ కార్మికులకు వేతనాలు పెంచాలి

ప్రజాపక్షం/ నర్సంపేట : మున్సిపల్ కార్మికులకు నెలకు రూ.26వేలు కనీస వేతనం ఇవ్వాలని, ఇతర సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ ప్రగతిశీల మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (టియుసిఐ)రాష్ట్ర నాయకులు కొత్తపల్లి రవి అన్నారు. రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా మున్సిపల్ కార్మికులతో నర్సంపేట మున్సిపల్ కార్యాలయం వద్ద మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 13 మున్సిపల్ కార్పొరేషన్లలో, 128 మున్సిపాలిటీలలో సుమారు 65 వేల మంది కార్మికులు శానిటేషన్, ఇతర పనులు చేస్తున్నారన్నారు. వారికి పెరిగిన ధరలకు అనుగుణంగా జీతాలు పెంచడం లేదన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మున్సిపల్ కార్మికులకు నెలకు రూ.21000లు, ఇతర అలివేన్సులు ఐదు వేలు మొత్తం కలిపి 26,000/ చెల్లిస్తున్నారన్నారు. తెలంగాణ ప్రభుత్వం హైదరాబాద్ జీహెచ్ఎంసీలో నెలకు 19వేలు ఇస్తూ, రాష్ట్రంలోని ఇతర మున్సిపాలిటీలలో కేవలం 15,600/ మాత్రమే చెల్లిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మున్సిపల్ కార్మికులను సత్కరిస్తూ, శాలువాలు కప్పి పొగడ్తల్లో ముంచెత్తుతున్నారు తప్పా, జీతాలు పెంచడంలేదని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే మున్సిపల్ కార్మికులకు నెలకు రూ. 26 వేలకు వేతనాలను పెంచాలని




డిమాండ్ చేశారు. ప్రమాద ఇన్సూరెన్స్ రూ.20 లక్షలు, అంత్యక్రియల ఖర్చు రూ. 20వేలు ఇవ్వాలన్నారు. ఈఎస్ఐ పథకాన్ని ప్రవేటు ఆసుపత్రులకు అనుసంధానం చేయాలన్నారు. పర్మినెంట్ ఉద్యోగులకు ఇస్తున్న రక్షణ పరికరాలైన గ్లౌజులు, షూస్, టార్చ్ లైట్స్, ఆఫ్రాన్స్, మాస్కులు, సబ్బులు, నూనెలను ఔట్‌సోర్సింగ్ కార్మికులకు వెంటనే ఇవ్వాలన్నారు. ఏజెన్సీ వ్యవస్థ రద్దు చేసి, నేరుగా మున్సిపల్ శాఖ నుండి వేతనాలు ఇవ్వాలన్నారు. కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్, ఎన్ఎంఆర్ కార్మికులను రెగ్యులర్ చేయాలన్నారు. మున్సిపల్ కార్మికుల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని, లేనిచో త్వరలోనే యూనియన్ ఆధ్వర్యంలో చలో హైదరాబాద్ నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

## అసంక్రమిత వ్యాధుల నివారణపై అవగాహన



**ప్రజాపక్షం/మహబూబాబాద్:** జిల్లా కలెక్టరేట్ లోని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో జిల్లాలో అసంక్రమిత వ్యాధుల నివారణ కార్యక్రమం అమలు పై అసంక్రమణ వ్యాధుల ప్రోగ్రాం అధికారి డాక్టర్ నాగేశ్వర్ రావు అవగాహన కల్పించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, కమ్యునిటీ ఆరోగ్య కేంద్రం, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రులలోని అసంక్రిమిత వ్యాధుల నిర్వహణ కేంద్రాలలోని ఎన్.సి.డి స్టాఫ్ నర్సులకు ఈ అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ప్రోగ్రాం అధికారి డాక్టర్ నాగేశ్వర్ రావు మాట్లాడుతూ 30 ఏళ్ల వయసు వారికి అసంక్రిమిత వ్యాధులైన బీపీ షుగర్ & క్యాన్సర్ ను స్క్రీనింగ్ ఏ విధంగా చేయాలి, ఏ ఏ పరీక్షలు నిర్వహించాలి, ఏ విధంగా కౌన్సెలింగ్ ఇవ్వాలో, వారికీ ట్రీట్మెంట్ ఏ విధంగా ఇవ్వాలి, పరిక్షలు నిర్వహించిన వారిలో వ్యాది వచ్చిన వారిని ఏ ఆసుపత్రికి పంపించాలి సంబందిత అంశాలను ఏవిదంగా ఆన్ లైన్ లో పొందుపరచాలో అవగాహన పరిచారు. అదే విధంగా ఆన్ లైన్ తో పాటు ఆఫ్ లైన్ లో రిజిస్టర్లు నిర్వహించాలి అన్న విషయాలను వివరంగా తెలియజేశారు.ఈ అవగాహన కార్యక్రమంలో డబ్ల్యు,హెచ్.ఓ కన్సల్టెంట్ రమేష, డి.పి.సి గీత, శారద తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు

**ప్రజాపక్షం/ఖానాపూర్:** మండలంలోని బుధరావుపేట గ్రామ వాస్తవ్యులు సీనియర్ అడ్వకేట్ వల్లపు యాదగిరి మానుకోటలో మరణించగా, ఆయన భౌతిక కాయాన్ని బుధరావుపేట గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లింగిడి వెంకటేశ్వర్లు శనివారం సందర్శించి పూలమాల వేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట ఖానాపూర్ మండల నాయకులు కిసాన్ సెల్ అధ్యక్షులు చెడిపాక ఉపేందర్, నెక్కొండ బ్లాక్ కాంగ్రెస్ నాయకుడు గిరగాని నరసయ్య, ఖానాపూర్ మండల ప్రచార కార్యదర్శి పసునూరి వెంకన్న, బుజురావుపేట గ్రామ పార్టీ ప్రధాన కార్యదరిశ నాగరాని సమ్మయ్య గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## గుడిలో గంట మాయం

**ప్రజాపక్షం/గూడూరు:** మహబూబాబాద్‌జిల్లా గూడూరు మండలం ఎర్ర గొల్ల సంఘం ఆధ్వర్యంలో ఆరు సంవత్సరాల క్రితం పాఖల వాగు ప్రక్కన ఏర్పాటు చేసిన గంగాదేవి దేవాలయంలో 12 వేల రూపాయల విలువగల కంచగంట మాయమైంది శనివారం ఉదయం దేవాలయానికి వెళ్లిన సంఘం నాయకలు చూసి గుర్తించగా గతంలో సైతం ఇదే దేవాలయానికి కానకల గల్లపెట్టె ఉండిని దొంగలు ఎత్తుకెళ్లినట్లు పెద్ద గొల్ల పుట్ట లింగయ్య సారగొల్ల బత్తుల మల్లయ్య ఆరోపించారు.

# అర్హులైన వారందరికీ డబుల్ బెడ్రూం ఇండ్ల పంపిణీ చేసేందుకు కృషి

సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్



**ప్రజాపక్షం/తొర్రూరు :** అర్హులైన వారికి త్వరలోనే డబుల్ బెడ్రూం ఇండ్లను పంపిణీ చేస్తామని తొర్రూరు ఆర్డీఓ గణేశ్ హామీ ఇవ్వడంతో డబుల్ బెడ్రూం ఇండ్లను ఖాళీ చేసి డబుల్ బెడ్రూం స్థలంలోనే నేటి నుండి నిరసన తెలియజేయడం జరుగుతుందని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ అన్నారు. సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో గత ఆరు నెలలుగా డబుల్ బెడ్రూం ఇండ్లు లేని నిరుపేదలకు పంచాలని చేస్తున్న నిరసనకు స్పందించిన ఆర్డీఓ స్పందించి త్వరలోనే అర్హులైన వారందరికి ఇండ్లు అందే విధంగా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం జరిగిన సమావేశంలో సాదుల శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్రంలో డబుల్ బెడ్రూం ఇండ్ల పంపిణీ ఎక్కడా జరగలేదని మీరు చేస్తున్న పోరాటం సరికాదని, డబుల్ బెడ్రూం ఇండ్లను ఆక్రమించడం సరికాదని, వాటిని ఖాళీ చేసి మీ నిరసనలు తెలియజేయాలి కాని నిబంధనలు అతిక్రమి ంచకూడదని తెలపడంతో అమాయక ప్రజలపై కేసులు కాకూడదని జిల్లా, రాష్ట్ర పార్టీ ఆలోచించి ఈ నిర్ణయా నికి రావడం జరిగిందన్నారు. ఎవరూ ఎలాంటి భయాందోళనకు గురికావద్దని, ఈ పోరాటం ఇంతటితో ఆగిపోలేదని, నేటి నుండి దశలవారిగా ఆందోళన పోరాటాలు ఉధృతం చేసేందుకు ప్రణాళిక సిద్ధం చేసుకుందామని అన్నారు. త్వరలో అర్హులైన వారందరికి ఇండ్లు పంపిణీ చేస్తామని హామీ ఇవ్వడానికి వచ్చిన ఆర్డీఓ గణేశ్, తహశీల్దార్ శ్రీనివాస్, సీఐ గణేశ్, డిప్యూటీ తహశీల్దార్ నర్సయ్య, ఆర్ఐ, సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు గునిగంటి రాజన్న, జిల్లా కమిటీ సభ్యులు బొల్లం అశోక్, మండల కార్యదర్శి ఎండి.యాకూ బ్, పట్టణ కార్యదర్శి కొమ్మనబోయిన యాకయ్య, మండల కమిటీ సభ్యులు దొనకదర్గయ్య, మార్గ సాంబయ్య, జమ్ముల శ్రీనివాస్, నాయకులు దొమ్మటి సోమయ్య, ఎండి.అమీర్, ఐద్వా నాయకురాలు మహమ్మద్ అబ్బలీబి, డబుల్ బెడ్రూం ఇండ్ల పోరాట కమిటీ లీడర్లు శోభ, వరలక్ష్మి, షమీనా, శ్రీలత, భవాని, రాధా, ధర్మన్న, సాయిలు, రేణుక, నాగమణి, కృష్ణ, అనిల్, అఖిల్, శ్రీను పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య జిల్లా ద్వితీయ మహాసభ

**ప్రజాపక్షం/జఫర్‌గడ్:** ఆర్యవైశ్య మహాసభ జనగామ జిల్లా ద్వితీయ మహాసభను విజయవంతం చేయాలని ఆర్యవైశ్య సంఘం జిల్లా వాసవి సేవా జిల్లా ప్రధాన కార్యదర్శి బోనగిరి శ్రవణ్‌కుమార్, జోనల్ చైర్మన్ గంధ సోమన్న వైశ్యులకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా అధ్యక్షుడు ప్రమోద్‌కుమార్ ఆధ్వర్యంలో జనగామ జిల్లాలోని రఘునాథపల్లి గ్రామంలో నిర్వహించే సభను విజయవంతం చేయాలని, ఆర్యవైశ్యులు ఎదుర్కొంటున్న సమస్యల సాధన కోసం అదేవిధంగా స్థానిక ఎన్నికలలో ఆర్యవైశ్యులకు సముచిత స్థానం కల్పించాలన్నారు.మండలఅధ్యక్షుడు అంచూరి యుగంధర్, ప్ర ధాన కార్యదర్శి దాంశెట్టి సోమేశ్వర్, కోశా ధికారి ఇమ్మడి అశోక్, నాయకులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు సెంటర్‌ను ప్రారంభించిన ప్రణవ్



**ప్రజాపక్షం/కమలాపూర్:**వర్షాకాలం సీజన్‌కు సంబం ధించి రికార్డు స్థాయిలో ధాన్యం కొనుగోళ్ళు జరుగు తాయని ప్రభుత్వం అంచనా వేసిందని, దానికి తగట్టుగా అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నామని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ వొడితల ప్రణవ్ అ న్నారు. శనివారం కమలాపూర్ మండల పరిధిలోని ఉప్పల్ గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారం భించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడు తూ.... ప్రభుత్వం రైతుల పట్ల చిత్తశుద్ధితో ఉందని, దళారు లను నమ్మి మోసపోవద్దని, వర్షాకాలంకు సంబంధించి టార్పాలిన్ కవర్లు, బార్ధాన్ సంచులను సిద్ధం చేసుకో వాలని, ఇప్పటికే అధికారులకు సూచనలు చేశామని తె లిపారు. సోమవారం నుండి పూర్తిస్థాయిలో కొనుగోళ్ళు ప్రారంభం అవుతాయని, దానికి అనుకూలంగా మిల్లర్లో కూడా మాట్లాడామని, రైతులు దళారులను నమ్మి మోస పోవద్దని కోరారు. ఈ కార్యక్రమంలో కమలాపూర్ వ్యవ సాయ మార్కెట్ కమిటి పాలకవర్గం, రైతులు, హమాలీ సం ఘం, ఉప్పల్ గ్రామ ప్రజలు, కాంగ్రెస్ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి

**ప్రజాపక్షం/పాలకుర్తి:** పాలకుర్తి, జనగామ ప్రధాన రోడ్డులో మొక్కజొన్నలు ఆరబోయడంతో మోటార్ సైకిల్‌పై వెళ్తున్న ఓ వాహనదారునికి తీవ్ర గాయాలు కాగా ఆసుపత్రి పాలైన ఘటన మండలంలో శుక్రవారం రాత్రి జరిగింది. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం పాలకుర్తికి వచ్చి తిరిగి స్వగ్రామానికి వెళుతుండగా కస్తూర్భాగాంధీ బాలికల గురుకుల పాఠశాల ఎదుట రోడ్డుపై ఓ రైతు మొక్కజొన్నలను ఆరబోశాడు. వర్షం కురువడంతో జొన్నలను కుప్పగా పోసి దానిపై నల్లటి పరదా కప్పారు. రాత్రి కావడం వల్ల మొక్కజొన్న కుప్పపై నుంచి మోటార్ సైకిల్ వెళ్లడంతో సోమయ్య కిందపడగా తీవ్ర గాయాలయ్యాయి.

## చలో హైదరాబాద్ ఆత్మగౌరవ మహా ప్రదర్శన



**ప్రజాపక్షం/తొర్రూరు :** పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ నాయకత్వంలో నవంబర్ 1న దళితుల ఆత్మగౌరవ ర్యాలీలో ప్రజలు, ప్రజాస్వామ్య వాదులు, మేధావులు, ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ శ్రేణులు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని మహబూబాబాద్ జిల్లా ఇన్‌చార్జ్ ఎంఎస్పీ చిన్న సుబ్బారావు మాదిగ అన్నారు. శనివారం పట్టణ కేంద్రంలోని విశ్రాంతి భవనంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ, వీహెచ్‌పీఎస్, అనుబంధ సంఘాల జిల్లా కమిటీ సమావేశాన్ని ఎంఎస్పీ తొర్రూరు మండల ఇన్‌చార్జ్ మంద యాకమల్లు మాదిగ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్న సుబ్బారావు మాట్లాడుతూ దేశం, రాష్ట్రంలో నేటికి కుల వివక్షత కొనసాగుతుందనడానికి ప్రధాన సంఘటన సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి సీజే బీఆర్ గావాయిపై జరిగిన దాడినే ప్రధానంగా చూడాల్సిన అవసరం ఉందన్నారు. దేశంలో దళితులకు రక్షణ లేకుండా పోయిందన్నారు. సీజేపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండించాలని కోరుతున్నామన్నారు. అందులో భాగంగానే పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ నాయకత్వంలో దళితుల ఆత్మగౌరవ ర్యాలీలో ప్రజలు, ప్రజాస్వామ్యవాదులు, మేధావులు, ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. మహబూబాబాద్ జిల్లాలో ఉన్న ఎంఎస్పీ, ఎమ్మార్పీఎస్ పాత కమిటీలన్నీ రద్దు చేస్తూ ప్రస్తుతం అన్ని మండలాలకు నూతన ఎంఎస్పీ, ఎమ్మార్పీఎస్ మండల కమిటీలు వేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఎంఎస్పీ మహబూబాబాద్ జిల్లా కన్వీనర్ కందిపాటి బిక్షపతి, వీహెచ్‌పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి భూక్య వెంకన్న, వీహెచ్‌పీఎస్ మండల నాయకులు విష్ణు, ఎమ్మార్పీఎస్, ఎంఎస్ఎఫ్ నాయకులు సాయికుమార్, రమేశ్, వినయ్, అరుణ్‌కుమార్, విఠల్, అజయ్‌కుమార్, రవి, మహేందర్, కొమురయ్య, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీలో పూర్వ ప్రాథమిక విద్యా కార్యక్రమం

**ప్రజాపక్షం/గణపురం:**గణపురం మండలంలోని చెల్పూర్ మాధవరావుపల్లి కాలనీలోని అంగన్వాడి కేంద్రంలో శనివారం పూర్వ ప్రాథమిక విద్యా కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డిడబ్ల్యుఓ మల్లీశ్వరి హాజరై మాట్లాడుతూ, అంగన్వాడి కేంద్రాల్లో చిన్నారులకు పౌష్టికాహారం అందించడంతోపాటు ఆటపాటలతో కూడిన నాణ్యమైన విద్యా బోధన జరుగుతుందన్నారు.సూపర్వైజర్ పి లక్ష్మి, అంగనావ్డీ టీచర్ ,దివ్యగ్రామస్థులు పాల్గొన్నారు.

## మహిళలకు ఉచిత గ్యాస్ కలెక్షన్లకు దరఖాస్తులు స్వీకరణ

పులిగిల్ల పూర్ణచందర్



**ప్రజాపక్షం/బచ్చన్నపేట:** మండలంలో ప్రధాన మంత్రి ఉ జ్వల యోజన పథకం ద్వారా ఉచిత గ్యాస్ కలెక్షన్‌కు దరఖాస్తులు స్వీకరిస్తున్నామని మండల ఐశ్వర్య ఇండియన్ గ్యాస్ యజమాని పులిగిల్ల పూర్ణచందర్ తెలిపారు. శనివా రం ఆయన బచ్చన్నపేటలో మాట్లాడుతూ ఈ పథకం ద్వా రా మండలంలో అన్ని గ్రామాలలో ఉన్న మహిళలకు ఇంటి అవసరం నిమిత్తం గ్యాస్ కలెక్షన్ ఉచితంగా ఇవ్వడం జరుగుతుందని, దానికి సంబంధించి తెల్ల రేషన్‌కార్డు, రేషన్ కార్డులో ఉన్న అందరి ఆధార్ కార్డ్ జిరాక్స్, బ్యాంక్ అకౌంట్, మూడు పాస్ ఫోటోలు, ఓటర్ ఐడీ, ఫోన్ నెంబర్, జిరాక్స్‌లు తీసుకుని గ్యాస్ ఆఫీస్‌ను సంప్రదించాలన్నారు.

## గ్రూప్ 1, 2 సాధించిన పద్మశాలి యువతకు నేడు అభినందన సభ

**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** తెలంగాణ పద్మశాలి ఉద్యోగుల సంఘం, ఉమ్మడి వరంగల్ జిల్లా, పద్మశాలి జర్నలిస్టుల సంఘం, వరంగల్ జిల్లా సంయుక్త అద్వర్యంలో గ్రూప్ 1,2 సాధించిన పద్మశాలి యువతకు ఆదివారం రోజున ఉదయం 11.00 గంటలకు హన్మకొండ జిల్లా పరిషత్ హాల్ లో అభినందన సమావేశం ఏర్పాటు చేసినట్లు తెలంగాణ పద్మశాలి ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఈగ వెంకటేశ్వర్లు, జిల్లా అధ్యక్షులు శ్రీ కోడం రవిప్రకాష్, పద్మశాలి జర్నలిస్ట్ ల సంఘం జిల్లా అధ్యక్షులు వేముల నాగరాజు, ప్రధాన కార్యదర్శి వల్లాల వెంకటరమణ సంయుక్త ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమం తెలంగాణ పద్మశాలి ఉద్యోగుల సంఘం వరంగల్ జిల్లా, పద్మశాలి జర్నలిస్ట్ అసోసియేషన్ వరంగల్ జిల్లా సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమానికి ఐఏఎస్ (రిటైర్డ్) తెలంగాణ రాష్ట్ర ఎన్నికల "పూర్వ" కమీషనర్ చిట్ల పార్థసారథి ముఖ్యఅతిధిగా హాజరుకానున్నారనని తెలిపారు.గ్రూప్ 1,గ్రూప్ 2 సాధించిన పద్మశాలి యువత "అభినందన సభ" కు హజరు కాగలరని కులబాంధవులకు వారు పిలుపునిచ్చారు.

## అంగన్‌వాడీ కేంద్రాల్లో నాణ్యమైన సేవలందించాలి




**ప్రజాపక్షం/తొర్రూరు :** అంగన్‌వాడీ కేంద్రాల్లో పిల్లల హాజరు శాతాన్ని పెంచి చిన్నారులు, గర్భిణీలు, బాలింతలకు నాణ్యమైన సేవలందించాలని తొర్రూరు ఐసీడీఎస్ ప్రాజెక్టు సీడీపీఓ కె.కమలా దేవి కోరారు. శనివారం మండల కేంద్రంలోని వందేమాతరం ఫౌండేషన్‌లో ప్రాజెక్టు పరిధిలోని తొర్రూరు, పెద్దవంగర, నెల్లికుదురు మండలాల అంగన్‌వాడీ టీచర్లతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సీడీపీఓ కమలాదేవి మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాల్లో ఎడ్యుకేషన్, హెల్త్, శానిటేషన్‌పై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని, షెడ్యూల్ ప్రకారం ఆన్‌లైన్ ద్వారా హాజరు వివరాలు పరిశీలించాలని, ఉదయం 9గంటల నుండి 4గంటల వరకు తెరిచి ఉంచాలని, పిల్లలు, గర్భిణీ, బాలింతలకు అందించే పోషకాహారం సకాలంలో అందించాలని సూచించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన పోషణ పథకాలపై రూపొందించే కార్యక్రమాలను సక్రమంగా నిర్వహించాలన్నారు. అంగన్‌వాడీ టీచర్లు అనుమతులు లేకుండా గైర్హాజరు కావద్దన్నారు. ఈ సమావేశంలో ఏసీడీపీఓలు విజయలక్ష్మి, బి.సంకీర్తన, సూపర్‌వైజర్లు శ్రీదేవి, గౌస్య, సునీత, శోభ, నాగమణి, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

## కాళేశ్వరం పోలీసుల ఆధ్వర్యంలో 2కె రన్ ఏర్పాటు



**ప్రజాపక్షం/కాళేశ్వరం:**జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని కాళేశ్వరంలో పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా అమరవీరుల స్మారకంగా శనివారం కాళేశ్వరం పోలీసుల ఆధ్వర్యంలో 2కె రన్ నిర్వహించారు. దేవస్థానం ప్రాంగణం నుండి విఐపి ఘాట్ ప్రధాన మార్గంలో ఏర్పాటు చేసిన 2 కె రన్ లో అధిక సంఖ్యలో యువకులు పాల్గొనగా ఆద్యంతం ఆసక్తిగా సాగింది.ఈ 2కె రన్ లో కాళేశ్వరం ఆటో యూనియన్ తరపున పాల్గొని మొదటి విజేతగా నిలిచిన రేవెల్లి సతీష్ కు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన కాటారం డిఎస్పీ సూర్యనారాయణ, మహాదేవపూర్ సిఐ వెంకటేశ్వర్లు చేతుల మీదుగా ఉత్తమ పురస్కారం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాళేశ్వరం ఎస్ఐ తమాషా రెడ్డి, పోలీసు సిబ్బంది, స్థానికులు,పోలీసు స్టేషన్ పరిధిలోని యువకులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పాలన.. కాంగ్రెస్ ప్రభుత్వ పాలనపై బహిరంగ చర్చకు సిద్ధమా ?

కాంగ్రెస్ ప్రభుత్వంపై విషం
చిమ్ముతున్న మాజీ మంత్రి హరీష్‌రావు
మాజీ మంత్రి హరీష్‌రావుకు
మంత్రి అడ్లూరి లక్ష్మ ణ్ సవాల్

**ప్రజాపక్షం/ సిద్దిపేట :** రాష్ట్ర క్యాబినేట్ మీటింగ్‌లో ప్రజాసమస్యలపై చర్చ జరుగలేదని మాజీ మంత్రి హరీష్‌రావు అసత్యాలు ప్రచారం చేయటం తగదని. అధికారం కోల్పోయిన మాజీ మంత్రి హరీష్‌రావు కాంగ్రెస్ ప్రభుత్వంపై విషం చిమ్ముతున్నారని రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మ ణ్‌కుమార్ ఆరోపించారు. హరీష్‌రావుకు ఎమ్మెల్యేగా గెలువక ముందే కాంగ్రెస్ సర్కార్ మంత్రిని చేసిన విషయాన్ని మరిచిపోయారని ఎద్దేవా చేశారు. మాజీ మంత్రి హరీష్‌రావు, మంత్రి అడ్లూరి లక్ష్మ ణ్‌కుమార్‌ల మధ్య మాటల యు ద్ధం తారా స్థాయికి చేరుకుందన్నారు. శనివారం సిద్దిపేట నడిబొడ్డున ఉన్న వెంకటేశ్వరాలయాన్ని మంత్రి అడ్లూరి లక్ష్మ ణ్ సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ ఇఓ మారుతి, ఆలయ అర్చకులు పూర్ణకుంభంతోఘన స్వాగతం పలికారు.ఆనంతరం ఆలయం ముందు మంత్రి లక్ష్మ త్ మీడియాతో మాట్లాడారు. ఏ ంతో రాజకీయచతురిడిగా పేరుగాంచిన మాజీ మంత్రి హరీష్‌రావు రాష్ట్ర కెబినేట్‌ను దండుపాల్యం బ్యాచ్‌తో పోల్చడం సరికాదని, అది ఆయన విజ్ఞతకే వదిలివేస్తున్నారన్నారు. హరీష్‌రావు తన అనుయాయులతో తనపై వ్యక్తిగత విమర్శలు చేయించటం ఇదేక్కడి సంస్కారం అన్నారు. అధికారం కోల్పోయిన 20 నెలలకే కాంగ్రెస్ హరీష్ రావు అంతాఅక్కసు ఎందుకు అన్ని ప్రశ్నించారు. 2014, 2018 బిఆర్ఎస్ మెనిఫెస్టోలో పేర్కొన్న దళిత సిఎం,పేదలు, దళితులకు 3 ఎకరాల భూమి, డబుల్ బెడ్‌రూం ఇండ్లు, ఇంటికో ఉద్యోగం, కెజిటూపిజీ నిరుద్యోగ భృతి, తదితర అంశాలపై చర్చకు సిద్దమా అని ప్రశ్నించారు. రేవంత్‌రెడ్డి సారథ్యంలోని 22 నెలల పాలన, బిఆర్ఎస్ పదేండ్ల పాలనపై చర్చించేందుకు సిద్ధం అన్నారు. హైదరాబాద్‌లోని 123 అడుగుల విగ్రహం వద్ద మాజీ సిఎం కెసిఆర్ వస్తే సిఎం రేవంత్‌రెడ్డి వస్తారని, మాజీ మంత్రి హరీష్‌రావు వస్తే తాను వస్తానని 10 బిఆర్ఎస్ పాలన, 20 ఏండ్ల కాంగ్రెస్ పాలనపై ఏం చేశారో చర్చించేందుకు సిద్ధం అన్నారు. ఎపిలో కాంగ్రెస్‌కు నష్టం జరుగుతుందని తెలిసికూడ సోనియాగాంధీ తెలంగాణ రాష్ట్రాన్ని ఏఆర్పటు చేసినట్లు తెలిపారు. తెలంగాణ ఉద్యమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు నాటి మంత్రులు ఎంపిలు విరోచిత పోరాటం చేశారన్నారు. కాళేశ్వరం పేరిట బిఆర్ఎస్ ప్రభుత్వం మోపిన ఆర్థిక భారాన్ని మోస్తునే పేదలకు సన్నబియ్యం, ఇందిరమ్మ ఇండ్లు తదితర సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ఘనత కాంగ్రెస్‌కు దక్కిందన్నా రు. తెలంగాణ రాష్ట్రం బిసిలకు 42శాతంరిజర్వేషన్లు అమలు బాధ్యత కాంగ్రెస్ తీసుకుంటుందన్నారు. బిసి బిల్లును అసెంబ్లీలో ఏకగ్రీవ తీర్మానం చేసి ఆర్డీనెన్స్‌కు గవర్నర్‌కు పంపితే గవర్నర్ డిల్లీకి పంపినట్లు తెలిపారు. ఇప్పుడు బిజెపి కేంద్ర మంత్రులు, ఎంపీలు బాధ్యత తీసుకొని పరిష్కారించాలన్నారు. సుప్రీంకోర్టు జడ్జిమెంట్ ఇచ్చిన రోజు 33 జిల్లాలో అభిప్రాయ సేకరణ చేసి ఎస్సీవర్గీకరణ అమలు చేసినట్లు తెలిపారు.

**వెంకటేశ్వరాలయం భూ కబ్జాపై మంత్రి అడ్లూరి లక్ష్మ ణ్‌కు ఫిర్యాదు**

సిద్దిపేట వెంకటేశ్వరాలయంకు చెందిన భూములకు ఆక్రమణ గురైన విషయంపై ఆలయ పరిరక్షణ కమిటీ నాయకులు జిల్లా శ్రీనివాస్. ఉడుత మల్లేశంలు కబ్జా చెరల నుండి ఆలయం భూములను కాపాడాలని ఫిర్యాదు చేసి, వినతి పత్రాన్ని అందచేశారు. ఈసమావేశంలో టిపిసిసి చేనేత విభాగం చైర్మన్ గూ డురి శ్రీనివాస్, టిపిసిసి సభ్యులు దరిపల్లి చంద్రం, నాయకులు గంప మహేందర్‌రావు, సాకి ఆనంద్. మహేందర్, మార్క సతీష్, గోపికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# బాల వికాస స్వచ్ఛంద సేవా సంస్థ సేవలు అభినందనీయం

మున్సిపల్ మాజీ చైర్మన్ ఆకుల రజిత




**ప్రజాపక్షం/ హుస్నాబాద్ :**బాల వికాస స్వచ్ఛంద సేవ సంస్థ పేదలు కోసం మరియు వికళాంగులకు వృద్దులకు చేస్తేన్న సేవలు అభినందనీయమని హుస్నాబాద్ మున్సిపల్ మాజీ చైర్మెన్ అకుల రజిత అన్నారు. శనివారం హుస్నాబాద్ పట్టణంలో బాల వికాస స్వచ్ఛంద సేవ సంస్థ అధ్వర్యంలో చేపట్టిన బట్టల పంపిని కార్యక్రమంలో అమె ముఖ్య అతిథిగా పాల్గోన్న పేదలకు వికళాంగులకు బట్టలు పంపిచేశారు. ఈ సందర్బంగా అమె మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా బాల వికాస సంస్థ 2లక్షల మంది మహిళ సభ్యులతో 14 సెంటర్లుల్లో 600 మంది వికాళాగులకు, పేదలకు, ప్రతి ఏటా బట్టల పంపిని చేయడం సంతోషంగా ఉందన్నారు. ముఖ్యంగా స్వచ్చమై త్రాగు నీరు అందిస్తుందన్నారు. గత 40 ఏళ్లుగా ఈ సంస్థ చేపడుతున్న అనేక కార్యక్రమాల ద్వారా చాల మంది పేదలు , వికళాంగులు వృద్దులకు చేయూతనిస్తుందని అన్నారు. బాలవికాస సంస్థ వ్యవస్థాపకురాలు బాలక్కకు ఈ సందర్బంగా అభినందనలు తెలిపారు.వైస్ చైర్మెన్ ఐలేని అనితరెడ్డి, సంస్థ నిర్వహకులు సభ్యులు పాల్గొన్నారు.

## జీవిత బీమా చేయండి జీవితానికి అండగా ఉండండి



**ప్రజాపక్షం/కాళేశ్వరం:**జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని కాళేశ్వరంలో శనివారం జీవిత బీమా ఏజెంట్ల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కరీంనగర్ సీనియర్ డివిజనల్ మేనేజర్ శివ నాగ ప్రసాద్ మాట్లాడుతూ, ప్రతి ఒక్కరు జీవిత బీమా చేసి తమ కుటుంబాలకు అండగా నిలవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మార్కెటింగ్ మేనేజర్ సోమశేఖర్, సేల్స్ మేనేజర్ రాజేష్ ఖన్నా,పెద్దపల్లి బ్రాంచ్ మేనేజర్ రవి నాయక్, అసిస్టెంట్ బ్రాంచ్ మేనేజర్ అచ్యుత్ రావు, మంథని సెటిలైట్ ఆఫీస్ మేనేజర్ రామకిషన్, డెవలప్మెంట్ ఆఫీసర్లు హరికిరణ్, పిఆర్‌కె రెడ్డి, 300 మంది ఏజెంట్లు పాల్గొన్నారు.

# క్రీడలు శారీరక దృఢత్వానికి దోహదం

క్రీడలను ప్రోత్సహిస్తున్న
సింగరేణి సంస్థ
ఏరియా జిఎం రాజేశ్వర్ రెడ్డి



**ప్రజాపక్షం/భూపాలపల్లి :**క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు శారీరక దృఢత్వానికి దోహదపడతాయని భూపాలపల్లి ఏరియా జిఎం ఏ రాజేశ్వర్ రెడ్డి అన్నారు. గురువారం స్థానిక కృష్ణ కాలనీలోని అంబేద్కర్ క్రీడా మైదానం లో 26వ వార్షిక క్రీడ పోటీలలో భాగంగా రీజియన్ స్థాయి ఫుట్బాల్ పోటీలను ఏరియా జనరల్ మేనేజర్ ఏనుగు రాజేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై క్రీడా పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా జియం మాట్లాడుతూ, క్రీడలు కేవలం ఆనందం మాత్రమే కాదు, మన ఆరోగ్యానికి, శారీరక దృడాత్వానికి పట్టుదలకి ,దారితీసే మంచి మార్గం అని అన్నారు. ఈ రోజు మనం క్రీడల ప్రాముఖ్యతను మనస్పూర్తిగా గ్రహించి, పిల్లల నుండి పెద్దల వరకు అందరం క్రీడలను భాగస్వామ్యం చేసుకొని ఆరోగ్యకరమైన జీవనశైలిని అవలంబించాలన్నారు. క్రీడలు మన దేశ ఐక్యతను, సామాజిక సాంస్కృతిక విలువలను కూడా పెంపొందిస్తాయని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఈ క్రీడా స్ఫూర్తితో ప్రయాణం సాగిస్తూ తమ శారీరక, మానసిక శక్తిని, పెంపొంధించుకోవాలన్నారు. సందర్భంగా నిర్వహించబడుతున్న సింగరేణి సంస్థ క్రీడల ప్రోత్సాహానికి, యువ ఉద్యోగులలో ప్రతిభను వెలికితీసి కోల్ ఇండియా స్థాయిలో రాణించాలనే ఉద్దేశంతో క్రీడాకారులను ప్రోత్సహిస్తుందని అన్నారు ఈ కార్యక్రమంలో పర్సనల్ మేనేజర్ కావూరి మారుతి, క్రీడల,స్పోర్ట్స్ సూపర్వైజర్, పర్స శ్రీనివాస్, భూపాలపల్లి స్పోర్ట్స్ కోఆర్డినేటర్ పాక దేవయ్య, ఆర్‌జి 3 స్పోర్ట్స్ కోఆర్డినేటర్ అంజయ్య జనరల్ కెప్టెన్ మెడ మల్లేశ్, భూపాలపల్లి ఫుట్బాల్ కెప్టెన్ పురుషోత్తమ్, ఆర్‌జి 3 ఫుట్బాల్ కెప్టెన్ రాహుల్ తదితర క్రీడాకారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# రామచంద్రారెడ్డి సంస్మరణ సభ

పివైఎల్ కార్యదర్శి

**ప్రజాపక్షం/హుస్నాబాద్:**భారత విప్లవ వోద్యమ అడుగు జాడల్లో నడుస్తు సమాజ స్థాపన కోస ం పీడిత ప్రజల కోసం ఉ ద్యమించిన నాయకుడు ఇ టీవల కేంద్రప్రభుత్వం చేసి న బూటకపు ఎన్‌కౌం టర్ లో చనిపోయి న మాజీ కే ంద్ర కమీటి సభ్యుడు కా మ్రేడ్ కట్టా రామచంద్రారెడ్డి సంస్మరణ సభ అదివారం 26 న కొహె డ మండల కేం ద్రంలోని సింగరాయ కళ్యాణ వేదికలో బంధువులు మిత్రువుల ఆధ్వర్యంలో నిర్వహించ బడుతుందని కావున అభిమా నులు అధిక సంఖ్యంలో పాల్గోన్ని సంస్మరణ సభను విజయవంతం చేయాలని పి వై ఎల్ రాష్ట్ర కార్యదర్శ సంతోస్‌నాయక్ ఒక పత్రిక ప్రకటనలో పిలుపు నిచ్చారు. ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ కొహడ మండల తీగలకుంట పల్లి గ్రామం నుండి దండకారన్యం వరకు సాగిన రా మచెంద్రారెడ్డి 30ఏళ్ల తన సుదీర్ఘవిప్లవ ప్రయాణం ఎంతో గొప్పదని అన్నారు. అందుకే అయన యాదిలో ఏర్పటు చేసే సంస్మరన సభకు పెద్ద ఎత్తున ప్రజలు మిత్రులు బంధువులు తరలివచ్చి వారి అత్మకు శాంతి చేకూర్చలని పిలుపు నిచ్చారు.

# మంత్రి అడ్లూరి లక్ష్మణ్ వ్యాఖ్యల పట్ల మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఫైర్

27న హైదరాబాద్ అంబేద్కర్ విగ్రహం వద్ద
చర్చకు సిద్ధం అంటూ ప్రతిసవాల్ చేసిన
మాజీ మంత్రి



**ప్రజాపక్షం/ సిద్దిపేట :** రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మ ణ్ తెలంగాణ ఉద్దపై గడ్డ సిద్దిపేటలో పచ్చి నిజాలు చెపుతున్న అని చెప్పి...పూర్తిగా అబద్దాలు చెప్పారని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ విమర్శించారు. మంత్రి లక్ష్మ ణ్ అసత్యాలను తేటతెల్లం చేసేందుకు ఇక్కడకు వచ్చి కళ్లు తెరిపించే ప్రయత్నం చేస్తున్నట్లు తెలిపారు. శనివారం సాయంత్రం సిద్దిపేట వెంకటేశ్వరాలయంలో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, బిఆర్ఎస్ నేతలు ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అర్చకులు వారిని ఘనంగా సన్మానించారు. ఆనంతరం వెంకటేశ్వరాలయం ఎదుట మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్‌లు మీడియాతో మాట్లాడారు. గుమ్మడికాయలు దొంగలంటే భుజాలు తడుముకున్నట్లు ఉన్నది కాంగ్రెస్ పరిస్థితి అన్నారు. మాజీ మంత్రి హరీష్‌రావు కాంగ్రెస్ మంత్రులు దండుపాల్యం ముఠాతో పోల్చడం సబబే అన్నారు. కాంగ్రెస్ క్యాబినెట్ అందిన కాడికి దోచుకొనుడు.. అందరం కలసి పంచుకొనుడని ..ఇదే కాదా మీరు చేస్తున్నది..ఉన్నమాట అంటే ఉలుకు ఎందుకు అని వారు ప్రశ్నించారు. క్యాబినెట్ మీటింగ్ పెట్టి పర్సనల్ పంచాయతీలు పెట్టుకున్నది నిజం కాదా ? క్యాబినేట్ గ్రూపులుగా విడిపోయిందని విమర్శించారు. కమీషన్లు, వాటాలు, కాంట్రాక్టుల కోసం మంత్రులు కొట్లాడుకున్నది నిజం కాదా ప్రశ్నించారు. మంత్రి కుటుంబీకులే జరిగిన రాద్ధాంతాన్ని బయట పెట్టారన్నారు. ఇంకేందుకు దాచే యత్నం చేస్తున్నారని,.తెలంగాణ సమాజమే చూసిందని ఎద్దేవా చేశారు. ఒక మంత్రి కుటుంబం ఏకంగా గన్ కల్చర్ తెచ్చింది ముఖ్యమంత్రే అన్నారు. మరో మంత్రి టార్చర్‌కు సీనియర్ ఐఎఎస్ పారిపోయారన్నారు. కాదేది కవితకు అని శ్రీశ్రీ చెప్పినట్లుగా కాదేది కమిషన్లకు ఆనర్హం అని మంత్రి మండలి అంటున్నారు.ఇంతా జరుగుతున్న ముఖ్యమంత్రి మాత్రం తన వాట తనకు వస్తే చాలు ఏమైతే నాకేంది అన్నట్లుగా వ్యవహరిస్తున్నారని ఎద్దేవా చేశారు. క్యాబినెట్ మీటింగ్‌లో పర్సనల్ పంచాయతీలు ఎందుకు.. పార్టీ మీటింగ్ పెట్టుకోవద్చుగా అన్నారు. ప్రజాసమస్యలు. రైతుల ధాన్యం కొనుగోలు,నిరుద్యోగ సమస్య, గురుకులాల్లో సమస్యలు విద్యార్థుల కరంట్ షాక్‌లు కుక్క కాట్లతో ఆసుపత్రికి పాలవుతున్నాయన్నారు. హైదరాబాద్‌లో అరాచకాలు, ట్రాపిక్ సమస్యలు పెరుగుతున్నాయన్నారు. 23 నెలలగా కాంగ్రెస్ పాలనలో ప్రజలకు చేసింది ఏమిటన్నారు. కాంగ్రెస్‌ది అట్టార్ ఫ్లాప్ ప్రభుత్వం అని దుయ్యపట్టారు. అన్ని వర్గాల ప్రజలు చీ కొడుతున్నారని విమర్శించారు. పదేండ్ల బిఆర్ఎస్ పాలన తెలంగాణను పురోగమనంపై నడిపిస్తే.. 23 నెలల కాంగ్రెస్ పాలన తిరోగమనంపై నడిపించింది వాస్తవం కాదా అన్నారు. హైదరాబాద్‌లో 125 అడుగుల అంబేద్కర్ విగ్రహం వద్ద చర్చకు తాము ఎప్పుడు సిద్దం అన్నారు. నీవు, సిఎం రేవంత్‌రెడ్డి సిద్దమైతే 27న ఉదయం 11గంటలకు సిద్ధంగా ఉండాలన్నారు. దమ్ముంటే అంబేద్కర్ విగ్రహంకు ఉన్న తాళాలు తీయాలన్నారు. హరీష్‌రావును డిస్టర్బ్ చేసేందుకు సిఎం పంపితే నీవు వచ్చాయని, నీలాంటి చౌకబారు నాయకులను ప్రజలు నమ్మరన్నారు. జూబ్లీ హిల్స్ ఎన్నికల్లో ప్రజలు కర్రుకాల్చి వాత పెడుతారన్నారు. సిద్దిపేటనే కాదు హరీష్‌రావుకు 33 జిల్లాలో మంచి ప్రజాధరణ ఉందన్నారు. తెలంగాణ ఉద్యమం గురించి మాట్లాడే నైతిక హక్కు కాంగ్రెస్‌కు లేదన్నారు. రాజకీయాలు చేయటానికి ఇక్కడకు వస్తే సిద్దిపేట ప్రజలు అడుగు సైతం పెట్టనివ్వరని హెచ్చరించారు. ఈసమావేశంలో బిఆర్ఎస్ నేతలు గుండు భూపేష్, సంపత్‌రెడ్డి, పాల సాయిరాం, తదితరులు పాల్గొన్నారు.

